# జీవామృతం

జీవామృతం తయారుచేయడం ఎలా?

నీడలో వుంచిన  ప్లాస్టిక్ డ్రమ్ములో  100 లీటర్ల నీళ్లు తీసుకుని అందులో 10 కేజీలు ఆవుపేడ, 10 లీటర్లు ఆవుమూత్రం, 2కేజీలు బెల్లం, 2కేజీలు శనగపిండి , 1కేజీ పుట్ట మట్టి లేదా పొలం మట్టి కలిపి వారం రోజులు మురగబెట్టాలి. డ్రమ్మును గోనె సంచితోకప్పివుంచాలి. ఈ  ద్రావణాన్ని రోజుకు 3 సార్లు కర్రతో బాగా కలుపుతూ వుండాలి. ఇలా తయారయిన జీవామృతాన్ని వెంటనే వాడుకోవచ్చు, లేదా కొన్నిరోజులు నిలవవుంచుకుని అవసరమైనప్పుడు వాడుకోవచ్చు.



జీవామృతం ఉపయోగం ఏమిటి?

జీవామృతం ఒక సేంద్రియ ఎరువు. దీన్ని వాడడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయి. అవి నేలలోని పోషకాలు మొక్కలకు బాగా అందేలా చేయడమే కాకుండామొక్కల  వ్యాధినిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

జీవామృతాన్ని ఎలా వాడాలి?

1. ఒక వంతు జీవామృతానికి 10 వంతుల నీళ్ళను కలిపి అన్ని మొక్కలకూ పోయవచ్చు లేదా పిచికారీ చేయవచ్చు.
2. జీవామృతాన్ని విత్తన బంతుల తయారీలో నీళ్ళకుబదులుగా వడవచ్చు.
3. నారుమొక్కలను జీవామృతంలో వేళ్ళు మునిగేలా 5 నిముషాలు వుంచి నాటవచ్చు.